రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ఖిలావరంగల్, డిసెంబర్ 1: రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన ఘటన లేబర్ కాలనీ-నర్సంపేట ప్రధాన రహదారిపై జరిగింది. మిల్స్‌కాలనీ సీఐ జే వెంకటరత్నం కథనం ప్రకారం.. లేబర్‌కాలనీకి చెందిన ల్యాదల్ల సంపూర్ణ, సైమన్ దంపతులు పెద్దాపురంలోని బంధువుల ఇంటికి శనివారం వెళ్లి తిరిగి వస్తున్నారు. లేబర్‌కాలనీలో నర్సంపేట ప్రధాన రహదారిని దాటుతున్న నేపథ్యంలో ఆటో వేగంగా వచ్చి ఢీకొట్టింది. దంపతులిద్దరూ తీవ్రంగా గాయపడడంతో ఎంజీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం సంపూర్ణ మృతి చెందింది. ఆమె కుమారుడు సురేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఇద్దరికి తీవ్ర గాయాలు

చెన్నారావుపేట: రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన ఘటన అమీనాబాద్ మాడల్ స్కూల్ వద్ద ఆదివారం రాత్రి జరిగింది. రామన్నకుంట తండాకు చెందిన బానోత్ భాస్కర్ తన కుమారుడు విక్కితో కలిసి బైక్‌పై అమీనాబాద్‌కు వచ్చాడు. తిరిగి వెళ్తున్న క్రమంలో నెక్కొండ నుంచి వస్తున్న టాటాఏస్ వాహనం బైక్‌ను ఢీకొట్టింది. భాస్కర్‌తోపాటు కుమారుడికి తీవ్రంగా గాయపడగా, అంబులోన్స్‌లో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అల్లుడిపై దాడి.. తీవ్ర గాయాలు

ఖిలావరంగల్, డిసెంబర్ 1: అల్లుడిపై మామ కుటుంబం దాడి చేసి గాయపర్చిన ఘటన ఆదివారం రంగశాయిపేటలో జరిగింది. మిల్స్‌కాలనీ సీఐ వెంకటరత్నం కథనం ప్రకారం.. రంగశాయిపేట యాదవవాడకు చెందిన చాపర్తి శ్రీను, దివ్య దంపతుల మధ్య కొద్ది రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. దివ్య సోదరి ఇంటి వద్ద పంచాయితీ పెట్టారు. ఈ క్రమంలో శ్రీనివాస్‌పై బావమరిది దిలీప్, మామ శ్రీను, అత్త లక్ష్మి పారతో దాడి చేయగా తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని ఎంజీఎం దవాఖానకు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. అలాగే, మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.

నేడు సాంస్కృతిక కార్యక్రమాలు

ఖిలావరంగల్, డిసెంబర్ 1: ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా సోమవారం సాయంత్రం 5 గంటలకు ఖిలావరంగల్‌లోని కీర్తితోరణాల మధ్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ సత్యశారద తెలిపారు. అలేఖ్య రాష్ట్ర కళా బృందం ఆధ్వర్యంలో జయ జయహే ప్రజాపాలన పేరుతో నిర్వహించనున్న సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు జిల్లాలోని ప్రజాప్రతినిధులను ఆహ్వానించామన్నారు.

ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

కాశీబుగ్గ, డిసెంబర్ 1: వరంగల్ 3వ డివిజన్ ఎనుమాముల పోలీస్‌స్టేషన్ పరిధిలోని పైడిపల్లిలో ఆదివారం పేకాటరాయుళ్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. కాశీబుగ్గకు చెందిన అంబి సంపత్, తూర్పుకోటకు చెందిన కుతాటి మధు, దేశాయిపేటకు చెందిన అబ్దుల్ రహమాన్, ఎంహెచ్‌నగర్‌కు చెందిన తిల్పితియ సత్నంసింగ్, ఎస్ఆర్‌నగర్‌కు చెందిన ఉప్పుల అనిల్ పేకాడుతుండగా పట్టుకున్నారు. శివ, మంతెన రాజేందర్, రఘు, మహేశ్, షకీల్, సంపత్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారి నుంచి రూ. 10,600 నగదు, ప్లేకార్డులు, ఐదు సెల్‌ఫోన్లు, నాలుగు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దాడుల్లో టాస్క్‌ఫోర్స్ సీఐ రంజిత్‌కుమార్, ఎనుమాముల ఎస్సై రాజు, సిబ్బంది మాధవరెడ్డి, క్యాతం సుధాకర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.

NTW-326503

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

రైతు సమస్యలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్

గన్నీ సంచుల కొరత లేకుండా చూడాలి

వర్ధన్నపేట, డిసెంబర్ 1: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ సంచుల కొరత లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి సూచించారు. మండలంలోని ఇల్లంద, డీసీతండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా సహకార అధికారి నీరజ, సివిల్ సప్లయ్ అధికారి సంధ్యారాణితో కలిసి ఆదివారం ఆమె తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. గన్నీ సంచులు నాసిరకంగా ఉండడంతో ధాన్యాన్ని తూకం వేయడం ఇబ్బందిగా మారిందని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే జిల్లా అధికారులతో మాట్లాడి నూతన గన్నీ సంచులను కేంద్రాలకు పంపించాలని ఆదేశించారు. వర్షం పడే అవకాశం ఉండడంతో వెంటనే ధాన్యం తరలించేందుకు లారీలను పంపించాలని సూచించారు. రైతులు కూడా ధాన్యంపై టార్పాలిన్లు కప్పుకొని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

ప్రపంచ వేదికపై పత్తిపాక సురేందర్ ప్రతిభ

జ్ఞాపిక అందుకుంటున్న సురేందర్

పర్వతగిరి, డిసెంబర్ 1: ఆంధ్రా కళావేదిక, వంగూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల ఖతార్ దేశ రాజధాని దోహాలో నిర్వహించిన 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సులో కొంకపాకకు చెందిన కళాకారుడు పత్తిపాక సురేందర్ పాల్గొని తన ప్రతిభ చాటాడు. 16 దేశాల నుంచి కవులు హాజరుకాగా, భారత్ తరపున వెళ్లిన కవుల్లో సురేందర్ వినిపించిన కవిత సభికులను అలరించింది. మాజీ రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథులుగా హాజరైన యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, సినీగేయ రచయిత జొన్నవిత్తుల, మౌనశ్రీ, దర్శకుడు వైవీఎస్ చౌదరి, వంశీ రామరాజు తదితరులు అభినందించినట్లు ఆదివారం సురేందర్ తెలిపారు. సురేందర్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఎంజీఐటీలో ఉద్యోగం చేస్తున్నాడు.

గీసుగొండ: రూ. 52 వేలు అందజేస్తున్న స్నేహితులు

ఆపదలో ఉన్న మిత్రుడికి ఆర్థిక సాయం

గీసుగొండ/పర్వతగిరి, డిసెంబర్ 1: తామున్నాంటూ ఆపదలో ఉన్న మిత్రుడికి అండగా నిలిచి ధైర్యం చెప్పారు. గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన బాల్నె సతీశ్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కొంతకాలంగా అతడు వింత వ్యాధికి గురై అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో సతీశ్ వైద్యం కోసం రూ. 5 లక్షల వరకు ఖర్చు చేసినా ఆరోగ్యం బాగుపడలేదు. ఈ అరుదైన వ్యాధి లక్షల మందిలో ఒకరికి సోకుతుందని నిమ్స్ వైద్యులు నిర్ధారించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అతడి పరిస్థితిని తెలుసుకున్న వాకర్స్ స్నేహితులు ఆదివారం సతీశ్ ఇంటికి వెళ్లి పరామర్శించి రూ. 52 వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే, పర్వతగిరికి చెందిన రంగు కరుణాకర్‌గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని కౌండిన్య గౌడ పరపతి సంఘం ఆధ్వర్యంలో సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పట్టాపురం ఏకాంతంగౌడ్, సభ్యులు రంగు కుమారస్వామి, బాల్య వెంకటరాజు, ఆర్ కుమారస్వామి, బూర శ్యామ్, జక్కుల మధు, శ్రీనివాస్, మేరుగు రమేశ్, లింగమూర్తి, నర్సింగం పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

నర్సంపేటరూరల్: గురిజాలకు చెందిన దాసరి గౌరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం ఆధ్వర్యంలో పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గడ్డం కొమురయ్య, క్లస్టర్ ఇన్‌చార్జి మోటూరి రవి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి, మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు బండారి చిన్నవెంకటేశ్వర్లు, గౌడ సంఘం అధ్యక్షుడు మంచిక దేవేందర్, అశోక్, పత్రి కుమారస్వామి, ప్రకాశ్, ఎల్లయ్య, హరీశ్, అశోక్, ప్రవీణ్, రాజు, కిరణ్, రవి, భాస్కర్, చందర్ పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న ముస్లిం యువకుడు

అన్నదానం చేసిన ముస్లిం యువకుడు

నర్సంపేటరూరల్, డిసెంబర్ 1: గ్రామాల్లో మతసామరస్యం వెల్లివిరుస్తున్నది. అయ్యప్ప మాలధారులకు ముస్లిం యువకుడు అన్నదానం చేశాడు. మాదన్నపేట పెద్ద చెరువు కట్టపై ఉన్న శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఎండీ బాబు అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా బాబు అభినందించారు. కార్యక్రమంలో గురుస్వామి అనిల్ మహేంద్ర, అయ్యప్పస్వాములు పస్తం కృష్ణ, బండ్ల వెంకన్న, కార్తీక్, మహేందర్, చక్రపాణి, రవి, రణధీర్, సుక్యా, విక్కీ, కృష్ణ పాల్గొన్నారు.

పాఠశాల గోడలకు పెయింటింగ్

మట్టెవాడ, డిసెంబర్ 1: అపరిశుభ్రంగా ఉన్న పాఠశాల గోడలకు పెయింటింగ్ వేసి, వాటిపై బొమ్మలు వేసి సేవానిరతిని చాటుకున్నారు యువతీ యువకులు. యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో మట్టెవాడ ప్రభుత్వ పాఠశాలలోని గోడలకు ఆదివారం స్టేట్ స్ట్రీట్ కంపెనీ ఉద్యోగులు రంగులు, బొమ్మలు వేసి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. అనంతరం విద్యార్థులకు గోడలపై వేసిన బొమ్మలను చూపిస్తూ సామాజిక సేవపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్టేట్ స్ట్రీట్ కంపెనీ వలంటీర్లు హరీశ్, నిరుపమ, రాహుల్, యూత్ ఫర్ సేవా కో ఆర్డినేటర్లు సునీల్, మల్లికార్జున్, విశాల్, రాజు, సునీత పాల్గొన్నారు.

పాఠశాల ఎదుట స్టేట్ స్ట్రీట్ కంపెనీ ఉద్యోగులు

అవగాహనతోనే ఎయిడ్స్ నిర్మూలన

- హెచ్ఐవీపై అవగాహన అవసరం
- కలెక్టర్ సత్యశారద
- జిల్లావ్యాప్తంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ వేడుకలు

వరంగల్‌చౌరస్తా: ఎయిడ్స్ నిర్మూలనకు కృషి చేస్తున్న వలంటీర్లకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న కలెక్టర్ సత్యశారద

వరంగల్‌చౌరస్తా, డిసెంబర్ 1: ప్రజలు సంపూర్ణ అవగాహన కలిగి ఉంటేనే హెచ్ఐవీ, ఎయిడ్స్‌ను పూర్తిగా నిర్మూలించొచ్చని కలెక్టర్ సత్యశారద అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు ఆధ్వర్యంలో కాకతీయ మెడికల్ కళాశాల ప్రధాన ద్వారం నుంచి ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) భవనం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణ చర్యలతో ముద్రించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. తర్వాత ఆమె మాట్లాడుతూ అసురక్షిత లైంగిక కలయిక, కలుషిత రక్తాన్ని మరో వ్యక్తి ఎక్కించడం, కలుషితమైన సిరంజిలు తిరిగి వినియోగించడం, హెచ్ఐవీ, ఎయిడ్స్ సోకిన తల్లి నుంచి బిడ్డకు సోకుతుందని వివరించారు. ఎయిడ్స్‌తో మృతుల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి ప్రజల్లో పెరిగిన అవగాహనే ప్రధాన కారణమన్నారు. అందుకు కృషి చేసిన అధికారులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవో సంస్థలకు ఆమె అభినందనలు తెలిపారు. డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ 2023-24 గణాంకాల జిల్లాలో 493 మంది ఎయిడ్స్ బాధితులను గుర్తించామన్నారు. గర్భిణుల్లో ఏడుగురికి పాజిటివ్ వచ్చిందన్నారు. గత ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు 19,900 మందికి పరీక్షలు చేయగా, 262 మందిని వ్యాధి సోకిందన్నారు. అలాగే, 11,210 మంది గర్భిణుల్లో ముగ్గురికి ఎయిడ్స్ సోకిందన్నారు. అనంతరం హెచ్ఐవీ, ఎయిడ్స్ నిర్మూలనకు కృషి చేస్తున్న వలంటీర్లకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం ఎయిడ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంజీఎం ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ ప్రకాశ్, డాక్టర్ మోహన్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పద్మజ, డాక్టర్ సూర్యప్రకాశ్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ అన్వర్‌మియా, డాక్టర్ విజయ్ చందర్‌రెడ్డి, డాక్టర్ శ్రవణ్‌కుమార్, జిల్లా కో ఆర్డినేటర్ మాధురి పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలు, ప్రతిజ్ఞలు..

వర్ధన్నపేట/చెన్నారావుపేట/నర్సంపేట: ఎయిడ్స్ నిర్మూలనపై గ్రామాలు, పట్టణాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అలాగే, హెచ్ఐవీ నియంత్రణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి ఎయిడ్స్ నిర్మూలన విభాగంలో పని చేస్తున్న ఐసీటీసీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ్‌కుమార్, ఐసీటీసీ కౌన్సిలర్ నీలారపు అశోక్‌కుమార్ వరంగల్‌లో కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. చెన్నారావుపేటలో మండల వైద్యాధికారి సరోజ ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. సీహెచ్‌వో భద్రయ్య, సిబ్బంది హేమలత, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నర్సంపేటలో ఐఎంవో, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐఎంఏ నాయకులు డాక్టర్ మోహన్‌రావు, గోపాల్‌రెడ్డి, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలి

పోచమ్మమైదాన్: మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

పోచమ్మమైదాన్/వర్ధన్నపేట/చెన్నారావుపేట/ఖానాపురం/నెక్కొండ/దుగ్గొండి/సంగెం, డిసెంబర్ 1: విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలని అడిషనల్ కలెక్టర్ బి.సంధ్యారాణి సూచించారు. ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా ఆదివారం వరంగల్ కృష్ణా కాలనీ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చింతాకుల అనిల్, వరంగల్ ఎంఈవో గంప అశోక్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలలో మండలస్థాయిలో విద్యార్థులకు 'దేశ అభివృద్ధిలో రైతుల పాత్ర' అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎంఈ వో ఎం.శ్రీధర్ హాజరై విద్యార్థులను అభినందించారు. చెన్నారావుపేటలోని ఎమ్మార్సీలో ఎంఈవో సరళ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పరపల్లి స్కూల్‌కు చెందిన కిశోర్, కీర్తన, కేజీబీవీకి చెందిన మోక్ష ప్రతిభ కనబర్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, శౌరీ, పల్లవి, మంజుల, ఎమ్మార్సీ సిబ్బంది స్వప్న, అశోక్ పాల్గొన్నారు. ఖానాపురంలోని జడ్పీహెచ్ఎస్‌లో ఎంఈవో శ్రీదేవి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. నెక్కొండ హైస్కూల్‌లో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో తెలంగాణ గురుకులానికి చెందిన లక్ష్మీప్రసన్న, హాసిని, కేజీబీవీ నుంచి దేవిశ్రీ, నెక్కొండ హైస్కూల్‌కు చెందిన రాంచరణ్ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఎంఈవో రత్నమాల, హైస్కూల్ హెచ్ఎం రంగారావు, ఉపాధ్యాయుడు ఐలయ్య పాల్గొన్నారు. వరంగల్ ఎల్‌బీనగర్‌లోని ప్రభుత్వ చార్‌బౌళి ఉన్నత పాఠశాల విద్యార్థి హిమాన్షు వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చాడు. హెచ్ఎం మాధవి, ఇన్‌చార్జీలు రఫీ, హరిప్రసాద్, ఉపాధ్యాయులు అభినందించారు. దుగ్గొండి హైస్కూల్‌లో వ్యాసరచన పోటీలు నిర్వహించగా, కె.రీతుని, హారిక, ఎం.కీర్తన, వి.వివేకవర్ధిని, ఎన్.సమన్విత, జె.అభినయ్ సందేశ్, పి.కావ్య ప్రతిభ కనబర్చినట్లు ఎంఈవో వెంకటేశ్వర్లు తెలిపారు. సంగెం వ్యాసరచన పోటీల్లో ఎన్.అమూల్య, బీ దీపిక, కె.జ్యోతి, ఎం.జాహ్నవి ఎంపికైనట్లు ఎంఈవో గుగులోత్ రాము తెలిపారు.

అమరుడు పోలీసు కిష్టయ్యకు నివాళి

వర్ధన్నపేట: కిష్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ముదిరాజ్ సంఘం ప్రతినిధులు

వర్ధన్నపేట/నర్సంపేటరూరల్/నల్లబెల్లి/రాయపర్తి/దుగ్గొండి, డిసెంబర్ 1: తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన పోలీసు కిష్టయ్య వర్ధంతిని ఆదివారం జిల్లావ్యాప్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వర్ధన్నపేటలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని కమ్యూనిటీ భవనంలో ముదిరాజ్ కులపెద్దలు కిష్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు భూమా సుధాకర్, శ్రీను, వెంకన్న, వెంకటేశ్, రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. నర్సంపేట మండలంలోని కమ్మపల్లి, సర్వాపురం, ద్వారకపేట, ముగ్దుంపురం, ఇటుకాలపల్లి, మాదన్నపేటలో పోలీస్ కిష్టయ్య వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో ముదిరాజ్‌లు మోటం రవి, చింతల రమేశ్, స్వామి, ఐలయ్య, సతీశ్, మల్లేశ్ పాల్గొన్నారు. నల్లబెల్లిలో జరిగిన కిష్టయ్య వర్ధంతిలో టఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సాంబరావు, డివిజన్ అధ్యక్షుడు బొట్ల పవన్, డివిజన్ ఉపాధ్యక్షుడు గూబ రాజు, మండల అధ్యక్షుడు తంగెళ్ల భాస్కర్, భట్టు సాంబయ్య, మాజీ సర్పంచ్‌లు కొత్తపెల్లి కోటిలింగాచారి, గుండాల కుమారస్వామి, చంద్రమౌళి, కొత్తగట్టు ప్రభాకర్ పాల్గొన్నారు. రాయపర్తిలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కిష్టయ్య చిత్రపటంతోపాటు అమరవీరుల స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ముదిరాజ్ మహాసభ మండల ప్రతినిధులు ముద్రబోయిన సుధాకర్, గుంటుక యాకయ్య, ముద్రబోయిన నరేశ్, ప్రశాంత్, బండారి దినేశ్, శ్రీకాంత్, అఖిల్, సోడెపు రాజు, కుక్కల సాయి, శ్రీకాంత్ ఉన్నారు. దుగ్గొండి మండలం గిర్నిబావిలో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ముత్యాల స్వామి, నాయకులు సార రాములు, బండారి రమేశ్, గిన్నె ప్రభాకర్, జెట్టబోయిన రాజు పాల్గొన్నారు.

సింహగర్జన సభకు తరలిన మాలలు

నల్లబెల్లి: నారక్కపేట నుంచి హైదరాబాద్‌కు తరలుతున్న మాలలు

నల్లబెల్లి/రాయపర్తి/పర్వతగిరి/గీసుగొండ/నెక్కొండ, డిసెంబర్ 1: దళితులను విభజించాలని యత్నించడం ముమ్మాటికీ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మాల మహానాడు జిల్లా కార్యదర్శి దండం రాజ్‌కుమార్ అన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో ఆదివారం హైదరబాద్‌లో సింహగర్జన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల నుంచి మాలలు అధిక సంఖ్యలో వాహనాల్లో తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో దండం స్వామి, భూంపెల్లి శ్రీనివాస్, దండం రవి, చెన్నమల్ల ఆలోచన, శ్రీరాముల భిక్షపతి ఉన్నారు. హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన రాష్ట్రస్థాయి మాలల సింహగర్జనకు రాయపర్తి మండలంలోని అన్ని గ్రామాల నుంచి మహానాడు ప్రతినిధులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. కార్యక్రమంలో మాల మహానాడు ప్రతినిధులు ఉబ్బాని సింహాద్రి, కముటం వీరస్వామి, ఉబ్బాని రాజు, బల్లెం యాదగిరి, బొడ్డు రంగయ్య, ఉబ్బాని కుమారస్వామి, ఉబ్బాని నవీన్ కుమార్ పాల్గొన్నారు. పర్వతగిరి మండలంలోని గ్రామాల నుంచి మాల మహానాడు మండల అధ్యక్షుడు మాడుగుల రాజు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్‌లు రమేశ్, మహేశ్, మాల మహానాడు నాయకులు చీదురు తిరుపతి, నాగుల కుమారస్వామి, దామెర సారంగపాణి, రజినీకాంత్, భరత్, జనార్దన్ తదితరులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తుప్పరి నర్సింహస్వామి ఆధ్వర్యంలో మాలలు గీసుగొండ మండలకేంద్రం నుంచి మొగిలిచెర్ల వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభకు భారీగా తరలివెళ్లారు. రాజేందర్, సంపత్, నవీన్, నాగరాజు, సారంగం, ఎల్లాస్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు. నెక్కొండలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహాగర్జనకు తరలిన వారిలో సంఘం జిల్లా నాయకులు బక్కి అశోక్, పొనుగంటి స్వామి, మండల కన్వీనర్ కారు కరుణాకర్, కమిటీల బాధ్యులు ఉన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అతిథులు

'వైద్యులు, ఫార్మాసిస్టుల పాత్ర ప్రధానం'

కరీమాబాద్, డిసెంబర్ 1: నేటి ప్రపంచంలో వైద్యులు, ఫార్మాసిస్టుల పాత్ర ప్రధానమైందని సెంట్రల్ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్, కేర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధీర్‌కుమార్ అన్నారు. ఉర్సులోని మెడికేర్ ఆసుపత్రిలో ఆదివారం తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం ఆధ్వర్యంలో ఇండస్కన్ అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధార్‌కుమార్ మాట్లాడుతూ వైద్యులు, ఫార్మాసిస్టులు ఔషధ రంగంలో జరుగుతున్న మార్పులను తెలుసుకోవాలని సూచించారు. ఫార్మసీ రంగంలో ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు.

పనిచేయని బోరు పైపు పట్టుకొని నిరసన తెలుపుతున్న నాయకులు

శ్మశాన వాటికపై పట్టింపు కరువు

వరంగల్‌చౌరస్తా, డిసెంబర్ 1: వరంగల్ 36వ డివిజన్ ఆర్ఎస్‌నగర్‌లోని హిందూ శ్మశాన వాటికపై అధికారులు, ప్రజాప్రతినిధులకు పట్టింపు లేదని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేశ్ అన్నారు. ఆదివారం బీజేపీ నాయకులు హిందూ శ్మశాన వాటికను సందర్శించారు. నీటి వసతి లేకపోవడంతోపాటు స్నానపు గదులు శిథిలావస్థలో ఉన్నట్లు తెలిపారు. మంత్రి కొండా సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న తూర్పులో ఇలాంటి పరిస్థితి ఉందన్నారు. అనంతరం నిరసన తెలిపారు.

అగ్నిప్రమాదం జరిగిన గోదామును పరిశీలిస్తున్న రవీందర్‌రెడ్డి

సీడబ్ల్యూసీని సందర్శించిన 'బొమ్మినేని'

కాశీబుగ్గ, నవంబర్ 1: కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి కాటన్ బెల్స్‌ను మేడ్చల్‌లోని సెంట్రల్ వేర్ హౌస్ కార్పొరేషన్ గోదాములో నిల్వ చేశారు. అగ్ని ప్రమాదం జరిగి సుమారు 17 వేల కాటన్ బెళ్లు దగ్ధమయ్యాయి. తెలంగాణ కాటన్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి సీడబ్ల్యూసీ గోదామును ఆదివారం సందర్శించారు. సీసీఐకి సుమారు రూ. 50 కోట్ల నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు.

పంట కాల్వకు మరమ్మతులు

రాయపర్తి, డిసెంబర్ 1: మండలంలోని మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఆయకట్టులోని రాళ్లపొలం, బూరు పంపు పొలాలకు సాగునీరు సరఫరా చేసే పంట కా